RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 279 శనివారం, అక్టోబర్ 31, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

ఆఖరి శ్వాస వరకు
ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా
- దేశం కష్టాల్లో ఉంటే కొందరు సంతోషిస్తున్నారు
- దేశానికి అత్యంత బలమైన స్తంభాల్లో అన్నదాతలు ఒకరని ప్రధాని మోదీ అన్నారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.



న్యూ ఢిల్లీ :దేశం కష్టాల్లో ఉంటే సంతోషించే వ్యక్తులు కొందరు ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. తనను అప్రతిష్టపాలు చేసేందుకు ఇరాన్ యుద్ధం తర్వాత రైతులకు ఎరువులు, ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ అందవని కొందరు పనిగట్టుకుని వదంతులు సృష్టించారని మండిపడ్డారు. తన ఆఖరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ప్రధాని తెలిపారు. గుజరాత్‌లోని బనస్కాంతలో 14వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అలాగే భిల్డీలో ఏర్పాటు చేసిన 'భారత్ బోవిన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్'ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల మధ్య ఎరువుల ధరలు భారీగా పెరిగినా ఆ భారాన్ని రైతులపై పడకుండా తమ ప్రభుత్వం అడ్డుకుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి, వారిని సాధికారులను చేసిందని తెలిపారు.


రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ
భూములను కాపాడాం

- మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు
- భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
- రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు



హైదరాబాద్ :మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కొల్లగొట్టేందుకు కేసీఆర్, ఆయన బంధువులు అనేక రకాలుగా ప్రయత్నించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు ప్రయత్నించారన్న ఆయన ఈ భూముల విషయంలోనే బీఆర్?ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదరరావుకు ప్రసాదరావు ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చారని అన్నారు.కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదుకొందరు అధికారులను అడ్డంపెట్టుకుని భూములు కొట్టేయాలని బీఆర్?ఎస్? నేతలు చూశారన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంలో ఆ అధికారులు కూడా అరెస్టయ్యారని తెలిపారు. మియాపూర్‌లోని 550 ఎకరాలను కాపాడేందుకు కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50 వేల కోట్ల ఆస్తిని కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఈ భూములు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఈ భూములను వేలం వేసి దళిత, బహుజనుల కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు.

యూపీలో మరోసారి అధికారంలోకి వస్తాం



న్యూ ఢిల్లీ :ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. "యూపీలో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం (కదిలించలేనిది) లాంటిది. దీనిని ఎవరూ

మూసీ ప్రక్షాళనకు మేము
వ్యతిరేకం కాదు

- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ



హైదరాబాద్ :మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరు తో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయనంచారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే
ఉపేక్షించం



హైదరాబాద్, అక్టోబరు 30 :

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (స్పష్టం చేశారు. కంచె గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు ప్రభుత్వానికి దక్కిన వరుస న్యాయ విజయాలని పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూల తీర్పు వచ్చిందని వెల్లడించారు.హైదరాబాద్‌లో ఈరోజు (శుక్రవారం) మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు.తాజాగా మియాపూర్ భూముల విషయంలోనూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం వరించిందని తెలిపారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు. రెవెన్యూ, న్యాయశాఖ, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయంతో న్యాయపోరాటం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పాత భూ రికార్డులు, రెవెన్యూ ఆధారాల పరిశీలనతో ప్రభుత్వ హక్కుల పరిరక్షిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు రాష్ట్ర ప్రజల ఉమ్మడి ఆస్తి అని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పనిలేక తిరుగుతున్నానా?
రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర
- ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక
- నిధులు తేలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్



జవహర్‌నగర్: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంత వరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు.పనిలేక తిరుగుతున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు. "డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం నేను పాదయాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు.

హైదరాబాద్‌కు జనవరి నుంచి 8 నెలల పాటు
భారీ నీటి కష్టాలు



హైదరాబాద్ :హైదరాబాద్ నగరానికి 8 నెలల పాటు తీవ్ర నీటి కష్టాలు తప్పవని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. మంజీరా, సింగూరు జలాశయాలు అడుగంటిపోవడంతో సుమారు రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత ఏర్పడనుందని ఆయన తెలిపారు. ఈ ప్రభావం వచ్చే ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుందని హెచ్చరించారు.ప్రాజెక్టులలో నీటి మట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గడంతో సమస్య తీవ్రంగా మారిందని అశోక్ రెడ్డి వివరించారు. ఈ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా..
మళ్లీ మారిన షెడ్యూల్

- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం



న్యూ ఢిల్లీ :తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువుతెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటురెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది.

ఫార్ములా ఈ రేసు కేసు.. విచారణకు
హాజరు కాని కేటీఆర్

- డిసెంబర్ 4కు వాయిదా



హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసు విచారణ వాయిదా పడింది. నాంపల్లి ఏసీబీ (ఖాజీదీ) ప్రత్యేక కోర్టులో విచారణకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ (నవీణూ) మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్. రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. అయితే కేసులో మరో నిందితుడైన స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర రావు విచారణ ప్రారంభ సమయానికి హాజరుకాకపోవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. సమయానికి విచారణకు హాజరుకాని కారణంగా కిరణ్ మల్లేశ్వరరావుపై ఏసీబీ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ (బీడీబౌ) జారీ చేసింది. ఆ తర్వాత ఆయన కొంత ఆలస్యంగా కోర్టుకు చేరుకోవడంతో, జారీ అయిన వారెంట్‌ను రీకాల్ చేయాలని కోరుతూ ఆయన తరఫు న్యాయవాది పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు, ఈ కేసులో నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖ=) వ్యక్తిగత ఇతర కారణాల వల్ల కోర్టుకు హాజరుకాకపోవడంతో ఆయన న్యాయవాది ఆబ్సెంట్ (హాజరు మినహాయింపు) పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా ఈ రేసు కేసు విచారణలో భాగంగా దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్‌పై కూడా కోర్టులో వాదనలు జరిగాయి. ఈ డిశ్చార్జ్ పిటిషన్‌పై తమ కౌంటర్ దాఖలు చేయడానికి ఏసీబీ తరఫు న్యాయవాదులు మరికొంత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. శుక్రవారం నాడు ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఏసీబీ న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.

అర్నబ్ తుపాన్ బీభత్సం

- రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు సీఎం చర్యలు



అమరావతి: అర్నబ్ తుపాన్ బీభత్సం నుంచి రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభు త్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ంది. తుపాన్ ప్రభావం మొదలైనప్పటి నుంచి నాలుగు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర పర్యవేక్షణ, క్షేత్ర స్థాయి పర్యటనలతో సహాయక చర్యలను వేగవంతం చేసున్నారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు పర్యటనకు బయలుదేరే ముందు కూడా అధికారులతో మరోసారి సమీక్ష నిర్వహించి విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో పురోగతిని తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ సిబ్బందిని రప్పించి సరఫరా పునరుద్ధరణను వేగవంతం చేశారు.

కేసీఆర్ చెప్పిందే నిజమైంది.

- జడ్చర్లలో కరువు తాండవం..
- ఉదండాపూర్ పనులు నిలిపివేత..
- మేడిగడ్డ జలకళ - తుమ్మిడిహట్టి వెలవెల
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.



జడ్చర్ల,అక్టోబర్ 31 (తెలంగాణ డైలీ న్యూస్) :
మహబూబ్ నగర్ జిల్లాలో కరువు తాండవిస్తోందని, రైతన్నలు వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ?కేసీఆర్ ముందే చెప్పారు, నమ్మితే మోసపోతారని, ఇప్పుడు అదే నిజమైందని ఆయన అన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తయినా, నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చివరి అడుగు ముందుకు వేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే కరువు, వాళ్లు అధికారంలోకి వస్తే కరువు చుట్టుకుంటుందని, 10 సంవత్సరాలు కేసీఆర్ అధికారంలో ఉంటే ఒక్కనాడైనా కరెంటు పోయిందా అని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

– కరువులోనూ కళకళలాడుతున్న మేడిగడ్డ...

మరోవైపు కరువు కాలంలో కూడా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్ హౌస్ వరద నీటితో కళకళలాడుతున్నా యని, కాంగ్రెస్ మొదటి నుండి చెబుతున్న తుమ్మిడిహట్టి సైట్ మాత్రం అతి కొద్ది నీటితో వెలవెలబోతుంద ని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు.?గత వారం మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎం ఫడ్నవీస్ తో చర్చల పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామాలు ఆడుతున్న సమయంలో తుమ్మిడిహట్టి వద్ద కేవలం 5,474 క్యూసెక్కుల వరద ఉంటే, అదే సమయంలో కేసీఆర్ కట్టించిన మేడిగడ్డ వద్ద 21,094 క్యూసెక్కుల భారీ వరద ఉండటం గమనార్హం. అంటే తుమ్మిడిహట్టి వద్ద ఉన్న వరదకు నాలుగు రెట్లు ఎక్కువ వరద మేడిగడ్డ వద్ద ఉందన్నమాట. రాష్ట్రం అంతా కరువు కోరల్లో చిక్కుకుని తాగునీటికి, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కాలంలో కూడా మేడిగడ్డ వద్ద ఇంత భారీ ఎత్తున వరద ఉండటం కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం అని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేవలం కేసీఆర్ మీద ద్వేషంతో 750 టీఎంసీల నీటిని మేడిగడ్డ నుండి వృథాగా కిందికి వదిలేశారని, దీనివల్లే ఇప్పుడు రాష్ట్ర ప్రజలు నీళ్ల లేక గోసపడుతున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

గ్రాడ్యుయేట్లు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి..

- టి.ఆర్.పి పార్టీ జిల్లా అధ్యక్షుడు, పరిగి ఇన్ఛార్జ్ ఎండీ గౌస్ భాషా



పరిగి, అక్టోబర్ 31 (తెలంగాణ డైలీ న్యూస్) :
పట్టభద్రులందరూ బాధ్యతగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, పరిగి నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఎండీ గౌస్ భాషా పిలుపునిచ్చారు. శుక్రవారం పరిగిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గౌస్ భాషా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు రాజ్యాంగం ప్రసాదించిన అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. సమాజ మార్పులో, యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పట్టభద్రుల పాత్ర అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. నిరుద్యోగ సమస్యలు, విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రాడ్యుయే ట్ ఓటు ఒక వేదికగా మారుతుందన్నారు. డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత పూర్తి చేసిన యువతీ యువకులు నిర్లక్ష్యం వీడి, గడువు తేదీలోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత అధికారుల వద్ద ఫారమ్-19 సమర్పించి సులభంగా ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా అర్హులైన పట్టభద్రులను గుర్తించి నమోదు చేయించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. చదువుకున్న విద్యావం తులు ఎన్నికల ప్రక్రియ పట్ల ఉదాసీనంగా ఉండకుండా భాగస్వా ములు కావాలని, తమ హక్కుల సాధనకు శాసనమండలిలో సరైన ప్రతినిధిని ఎన్నుకోవాలని కోరారు. ఓటు నమోదులో ఏవైనా సమస్యలు ఉంటే తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటారని హామీ ఇచ్చారు.

పరిగిలో ఏరులై పారుతున్న కల్తీ కల్లు...

- **మామూళ్ల మత్తులో జోగుతున్న పరిగి ఎక్సైజ్ అధికారులు**
- **ప్రశ్నిస్తే "స్వచ్ఛమైనదే" అంటూ సర్టిఫికెట్లు ఇస్తున్న ఎక్సైజ్ శాఖ**
- **నిద్రమత్తు వీడని జిల్లా ఎక్సైజ్ అధికారులు..**



పరిగి, అక్టోబర్ 31 (తెలంగాణ డైలీ న్యూస్) :
రాజ్యమేలుతున్న కల్తీ కల్లు వ్యాపారం పిర్యాదు చేసినా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు, సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులు, జిల్లా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు, వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో కేవలం ధనార్జనే ధ్యేయంగా, సామాన్యుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాగుతున్న కల్తీ కల్లు దందా రోజురోజుకూ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. కేవలం డబ్బు సంపాదన కోసమే కల్తీ రాయుళ్ళు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సహజ సిద్ధమైన కల్లులో ప్రాణాలను హరించే అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు, ప్రాణాంతక మత్తు పదార్థాలను కలుపుతూ నిస్సిగ్గుగా విక్రయాలు సాగిస్తున్నారు. ఈ విషపూరిత కల్లు తాగి నిత్యం ఎంతోమంది అమాయకు లు తీవ్ర అనారోగ్యాలపాలవు తుంటే, మరికొందరు మానసిక స్థితిని పూర్తిగా కోల్పోయి పిచ్చివారై రోడ్డున పడుతున్నారు. ఇళ్లల్లో సంసారాలు ఛిన్నాభిన్నమవుతున్నా, కుటుంబాలు అనాథలవుతున్నా కల్తీ వ్యాపారుల గుండెల్లో ఏమాత్రం కనికరం కలగడం లేదు. కేవలం కాసుల కక్కుర్తి కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఈ మృగాళ్ల దందా పల్లె పల్లెకూ పాకిందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– సమయానికి తెరవని ఎక్సైజ్ కార్యాలయం

పరిగి ఎక్సైజ్ కార్యాలయ అధికారుల పనితీరుపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై వినతులు ఇచ్చేందుకు వచ్చే బాధితులకు కార్యాలయ తాళాలు దర్శనమిస్తున్నాయి. ఎక్సైజ్ స్టేషన్ సమయానికి తెరుచుకోకపోవ డంతో ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఉదయం వేళల్లో విధులకు హాజరుకావాల్సిన అధికారులు, సిబ్బంది ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో సమయంలో మధ్యాహ్నం 12 గంటలు దాటినా ఎక్సైజ్ కార్యాలయం తెరచుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు వల్ల గ్రామాల్లో కల్తీ దందా మరింత విచ్చలవిడిగా సాగుతోందని వాపోతున్నారు. అత్యవస రంగా ఫిర్యాదులు చేసేందుకు వచ్చినా పట్టించుకునే నాథుడే కరువయ్యా రని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై అధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే స్థానిక అధికారులు ఇష్టారాజ్యంగా సమయ పాలన విస్మరిస్తున్నారని మండిపడుతు న్నారు. ఇప్పటికైనా కార్యాలయ వేళలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

– ప్రజా ప్రతినిధుల మాట అంటే ఎక్సైజ్ సీఐకి లెక్క లేదా...

కల్తీ కళ్ళు అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఎక్సైజ్ శాఖ సీఐకి అనేక సార్లు ఫిర్యాదు చేసిన లెక్క చేయడం లేదంటూ మండిపడిన 15వ వార్డు కౌన్సిలర్ మీదిగడ్డ శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ కే. నరేష్ ఎక్సైజ్ శాఖ సీఐపై తీవ్ర ఆరోపణలు చేస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "ఇళ్ల మధ్యలో వెలసిన కల్తీ కల్లు దుకాణాల వల్ల మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. మేము ప్రజా ప్రతినిధులుగా స్పందించి, కల్తీ కల్లు డిపోలను ఇళ్ల మధ్య నుంచి తొలగించి బహిరంగ ప్రదేశాలకు తరలించాలని ఎక్సైజ్ సీఐకి అనేకసార్లు వినతి పత్రాలు అందజే శాము. కానీ, మా ఫిర్యాదులను, విజ్ఞప్తులను ఆయన కనీసం లెక్కచేయడం లేదు. పైగా బాధితులు వచ్చి నిలదీస్తే, అది కల్తీ కల్లు కాదని, స్వచ్ఛమైన కల్లే అంటూ ఎక్సైజ్ సీఐయే స్వయంగా సర్టిఫికెట్లు ఇస్తూ కల్తీ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారు. నెలవారీ మామూళ్లకు అలవాటుపడినందుకే అధికారులు ఈ విధంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు" అంటూ వారు ఎక్సైజ్ సీఐ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

– దారి తప్పుతున్న యువత

పట్టణ కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలోనూ ఉదయం ఆరు గంటల నుంచే ఈ కల్తీ మత్తు పదార్థాల కల్లు విక్రయాలు ఏరులై పారుతున్నాయి. రాత్రి పదకొండు గంటల వరకు నిరంతరం ఈ దందా నిర్భయంగా కొనసాగుతూనే ఉంది. కష్టపడి బతికే కూ లీలు, దారి తప్పి తిరుగుతున్న యువత ఈ విష సంస్కృతికి బాని సలవుతున్నారు. కెమికల్స్ కలిపిన ఆ కల్తీ కల్లు శరీరంలోని అవ యవాలను దెబ్బతీస్తూ క్షణక్షణం ప్రాణాలను హరిస్తున్నా, రక్షిం చాల్సినఎక్సైజ్‌శాఖఅధికారులుమాత్రంప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు.

– నెలవారీ ముడుపులకు అలవాటు పడ్డ ఎక్సైజ్ శాఖ అధికారులు

ప్రతి నెలా భారీగా ముడుపులు అందుతుండటంతో కల్తీ వ్యాపారులకు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తి అభయం ఇస్తున్నారు. పట్టణంలో ఇళ్ల మధ్యలోనే విచ్చలవిడిగా ఈ డిపోలు నడుస్తున్నా, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామస్థులు, కౌన్సిలర్లు ఎక్కడికక్కడ విన తి పత్రాలు ఇస్తున్నా అధికారులు వాటిని బుట్టదాఖలు చేస్తు న్నారు. ఆఖరికి బాధితులు నిలదీస్తే "అది స్వచ్ఛమైన కల్లే" అం టూ అధికారులే వారికి సర్టిఫికెట్లు ఇస్తూ కాపలా కాస్తున్నారు.

– ఇటువైపు కన్నెత్తి చూడని జిల్లా అధికారులు

ఎన్నిసార్లు వార్తలు రాసినా జిల్లా అధికారుల్లో కనీస చలనం లేకపోవడంతో, ధనార్జనే లక్ష్యంగా పెట్టుకున్న ఈ కల్తీ కల్లు మాఫియా మరింత రెచ్చిపోయి ప్రజల ప్రాణాలను బలిగొంటోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి బాధితులు నేరుగా ఫిర్యాదులు చేస్తున్నా, పైసల మత్తులో జోగుతున్న అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర ఎక్సైజ్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, పరిగి నియోజకవర్గంలో ప్రాణాలను హరిస్తున్న ఈ కల్తీ కల్లు దందాపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై, కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

బ్రాహ్మణపల్లిలో భగ్గుమన్న భూవివాదం.

- కర్రలతో కొట్టుకున్న ఇరువర్గాలు...
- ఇరువర్గాలపై కేసు నమోదు..చేసిన పోలీసులు



దోమ, అక్టోబర్ 31 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో స్థల వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ దాడిలో ఇరువర్గాలకు చెందిన వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యా యి.?పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అన్వర్‌కు గ్రామంలో వ్యవసాయ భూమితో పాటు నివాస స్థలం ఉంది. గతంలో ఆయన తన ఇంటి ముందు ఉన్న కొంత ఖాళీ స్థలాన్ని నరేష్ అనే వ్యక్తికి ఇచ్చాడు. అయితే, తనకు ఇచ్చిన స్థలం కంటే అదనంగా నరేష్ మరికొంత భూమిని ఆక్రమించుకున్నాడని అన్వర్ ఆరోపిస్తున్నాడు. ఈ విషయంలో గత కొద్దిరోజులుగా ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో వివాదం నడుస్తోంది. పెద్దమనుషుల సమక్షంలో చర్చలు జరిగినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో శుక్రవారం స్థలం విషయమై అన్వర్, నరేష్ ల మధ్య మరోసారి వాగ్వాదం ప్రారంభమైంది. మాటామాటా పెరగడంతో ఇరువర్గాల వారు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. కోపంతో ఊగిపోయిన ఇరు పక్షాల వారు కర్రలు, చేతులతో పరస్పరం విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డారు.ఈ ఘర్షణలో అన్వర్, నరేష్ ఇద్దరికీ తీవ్రంగా రక్తగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఇరువర్గాలను విడదీసి, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దోమ మండల పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఇరువర్గాలకు చెందిన వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు దోమ ఎస్సై తెలిపారు.


ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



దోమ, అక్టోబర్ 31 (తెలంగాణ డైలీ న్యూస్) : ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ?పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం మోత్కూర్ గ్రామానికి చెందిన రాకొండ వెంకటయ్య (40) శుక్రవారం తిమ్మాయిపల్లి మీదుగా స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. ఈ క్రమంలో దోమ సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ?సమాచారం అందుకున్న స్థానికులు పోలీసులు, కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వసంత్ జాదవ్ తెలిపారు.

షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఘోర విషాదం

- వైద్యుల నిర్లక్ష్యంతో తల్లీబిడ్డ మృతి





కొందుర్గ్, అక్టోబర్ 31 (తెలంగాణ డైలీ న్యూస్) :
ప్రభుత్వ ఆస్పత్రుల నిర్లక్ష్యానికి, వైద్య సిబ్బంది బాధ్యతారాహిత్యానికి మరో రెండు నిండు ప్రాణాలు బలయ్యాయి. షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తల్లీబిడ్డ ఇద్దరూ ప్రాణాలు కోల్పోయిన అత్యంత హృదయవిదారక ఘటన కొందుర్గ్ మండలంలో తీవ్ర కలకలం రేపింది. కొందుర్గ్ మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన మల్లని రమేష్ కుమార్, రాధా దంపతులు ప్రసవం కోసం మొదట స్థానిక కొందుర్గ్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. అయితే అక్కడ సరైన వసతులు లేకపోవడంతో షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని సిబ్బంది సూచించారు. దీంతో బాధితులు వెంటనే షాద్‌నగర్ ఆస్పత్రికి చేరుకున్నారు. ?అయితే ప్రసవ వేదనతో అల్లాడుతున్న గర్భిణి పట్ల షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని మృతురాలి భర్త రమేష్ కుమార్ కన్నీరుమున్నీర య్యారు. సకాలంలో స్పందించ కుండా, సరైన వైద్యం అందించ కుండా కాలయాపన చేశారని ఆరోపించారు. చివరి నిమిషంలో హైదరాబాద్‌కు తరలించాలని చెప్పడంతో, హుటాహుటిన అక్కడకు తీసుకెళ్లగా అప్పటికే కడుపులోని బిడ్డతో పాటు తల్లి రాధ కూడా మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ?ఈ దారుణ ఘటనపై ఎమ్మార్పీఎస్ కొందుర్గ్ మండల సీనియర్ నాయకులు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులను నమ్ముకుని వచ్చే నిరుపేదల ప్రాణాలంటే అధికారులకు, వైద్యులకు లెక్కలేకుండా పోయిందని మండిపడ్డారు. అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడాల్సిన ఆస్పత్రులే మృత్యుకూపాలుగా మారడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి నిజాలను బయటపెట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అన్యాయంగా ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే పెద్ద ఎత్తున నష్టపరిహారం అందించి ఆదుకోవా లని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులకు ఎల్లవేళలా వైద్యం అందేలా చూసి ఇలాంటి దారుణాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదవాడి ప్రాణం కూడా విలువైనదేనని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఏకమై పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

ఉపాధి అండగా.. పనులు మెండుగా..

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో ఊళ్లల్లో ఉపాధి హామీ పనులు ఊపందుకుంటున్నాయి. వర్షాభావ పరి స్థితులు, మండలాల్లో కరువు ఛాయలు నెల కొంటున్న నేపథ్యంలో పేద కుటుంబాలకు దక్కు తున్న పనులు వారికి కొండంత అండగా నిలుస్తున్నాయి. యాసంగి సీజన్ లో వ్యవసా యం ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణం లో వీబీ జీరామ్‌జీ పనులు ఆర్థిక భరోసాను కల్పిస్తు న్నా యి. రాష్ట్ర వ్యాప్తం గా ఈనెల 27న రికార్డు స్థాయిలో నాలుగు లక్షలకు చేరువగా (3,97,910) కూలీలు పనులకు హాజరైన తీరే ఇందుకు నిదర్శనం.ఈ ఒక్క నెలలోనే ఇప్పటికే 60 లక్షలకుపైగా పని దినాలను కల్పించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత నెలలో వికసిత్ భారత్ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ)లో భాగంగా నిర్వహించిన గ్రామసభల్లో మరిన్ని కొత్త పనులను ఎంపిక చేయడం కూలీలకు వరంగా మారింది. ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గ్రామ స్తులే ఎంపిక చేయడంతో ఉన్న ఊళ్లో ఉపాధిని పొందే అవకాశాలు మెరుగయ్యాయి. దీంతో ప్రతినిత్యం పనిప్రదేశాలకు వెళ్లే కూలీల



సంఖ్య అన్ని జిల్లాల్లో పెరిగింది.
తంతో పోలిస్తే ఈ నెలలో ఉపాధి పనులకు ఊళ్లల్లో డిమాండ్ పెరుగుతోంది. వ్యవసాయ పనులు తగ్గుతుండడంతో గ్రామాల్లో నీటి సంరక్షణ పనులకు ఉపాధి పనుల్లో ప్రాధాన్యమిస్తున్నారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరిచే పనులు, కందకా లు, వాన నీటి సంరక్షణకు సంబంధించి నిర్మాణాలు మొదలగు పనులకు కూలీలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. మొక్కల పెంపకం, మౌలిక వసతుల కల్ప న దిశగా జాబ్‌కార్డు కలిగిన వారికి పని దక్కేవిధంగా ఉపాధి హామీ సిబ్బంది ప్రతి నిత్యం పర్యవేక్షణ పెం చుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధికి ఇస్తున్న ప్రాధాన్యం దృష్ట్యా ఆయా జిల్లాల కలెక్టర్లు రోజువారీగా కూలీల సంఖ్యను పెంచేందుకు క్షేత్ర స్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఎంపీడీవోలను పనుల తీరుని గమనించడంతోపాటు కూలీల పెంపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలనే విధంగా ఆదేశతీరుని గమనించడంతోపాటు కూలీలాలు జారీ చేయడంతో గ్రామాల్లో ఉపాధి పనుల పండుగ వాతావరణం నెలకొంది.ఈనెల 25న ఆదివారం మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులకు 25,525 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా రోజుల్లో సగటున రెండు లక్షలకు పైగా కూలీలు హాజరవుతున్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింతగా పెరిగితే పల్లెల్లోని పలు కుటుంబాలకు దినసరి వేతనం రూపంలో కూలీలకు మరింత ఆర్థిక ఆసరా లభించే వీలుంటుంది.

రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతా..
ఈటల సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 30: జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలంటూ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతానని స్పష్టం చేశారు. 'నేను డంప్ యార్డు తీసేయాలని పాదయాత్ర చేస్తుంటే ఈటల రాజేందర్ పనిలేక తిరుగుతున్నారంటూ కాంగ్రెస్ నాయకులు అంటున్నారట.. ఈ డంప్ యార్డ్‌ను



తొలిగించే వరకు మాత్రమే కాదు.. మీ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతా' అంటూ వ్యాఖ్యానించారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు రీసైకిల్ కోసం ఎంత ఖర్చవుతుందో డీపీఆర్ చేసి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ప్రధాని నరేంద్ర నరేంద్ర మోదీని ఒప్పించి అవసరమైన డబ్బులను తీసుకొస్తామని ప్రకటించారు. అలా తీసుకురాలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా అంటూ ఎంపీ ఈటల రాజేందర్ ఛాలెంజ్ విసిరారు.కాగా.. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలంటూ ఈనెల 27న ఏదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్రను మొదలుపెట్టారు. ఈ డంపింగ్ యార్డు వల్ల వెలువడే కాలుష్యంతో చుట్టుపక్కల గ్రామాలు, కాలనీల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. గాలి, భూగర్భ జలాలు కలుషితమయ్యాయని.. వెంటనే డంపింగ్ యార్డును తొలగించాలని ఎంపీ డిమాండ్ చేశారు.

హాస్యాస్పదంగా ఓటు చోరీపై రాహుల్ గాంధీ ధర్నా

హైదరాబాద్ :



ఓటు చోరీ గురించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ధర్నా చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తనదైన శైలిలో స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకుని రాహుల్ గాంధీ ఓటు చోరీ గురించి ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒక ఓటుకు నోటు దొంగనే అడ్డంగా పెట్టుకుని.. దొంగతనం చేస్తూ రూ.50 లక్షల రూపాయల బ్యాగ్‌తో దొరికిపోయిన రేవంత్ రెడ్డిని పక్కకు పెట్టుకొని రాహుల్ గాంధీ ఓటు చోరీ గురించి ధర్నా చేస్తున్నారంటే అసలు ప్రజలు ఏమనుకుంటున్నరో.. ఏందో అనే ఆలోచన కూడా లేదన్నారు..అసలు మోదీకి ఎవరూ అవసరం లేదు.. ఈ రాహుల్ గాంధీ ఉంటేనే సరిపోతదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు.. ఇవాళ రాహుల్ గాంధీ ధేడ్ దిమాఖ్ పనులు చేస్తున్నడు కాబట్టే మోదీ అక్కడ కూర్చొని ఉన్నడు. ఇది నేను చెబుతున్నది వాస్తవం.. నేటి నిజం.. ఏది అబద్దం కాదని స్పష్టం చేశారు.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా.. మళ్లీ మారిన షెడ్యూల్

హైదరాబాద్ :రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది.ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది.సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి



రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది.గణాంకాల వివరాలుప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకున్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు.అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై విచారణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు. వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్లు జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు.ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై విచారణ పూర్తయింది. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి ఆమోదం లభించింది. పరిశీలన తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో చోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.

రేవంత్ అసమర్థతో హరిగోస పడుతున్న రైతాంగం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మహబూబ్ నగర్ : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లాలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో ఎండిపోయిన వరి పంటలను బీఆర్ఎస్) శ్రేణులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు.ఇది నిజమైన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్ నినో పేరుతో కాలం వెలిబుచ్చు తున్నా రని విమర్శించారు. పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండున్న ర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నార, ని వారంతా ప్రభుత్వంపై తిరగబడే అనివార్యత ప్రభుత్వమే కల్పించిం దని పేర్కొన్నారు. రైతులు



అధైర్య పడొద్దని అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగం చెబుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డికి కరెంట్ సరఫరాపై అవగాహన, సోయి లేదని అన్నారు. నేటికి శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉందని, నీటి లభ్యత ఉన్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడుపతలేరని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఘోరమైన వైఫల్యం చెందిందిని వెల్లడించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవిందు నాయక్, అలీం పాల్గొన్నారు.

ఉద్యోగానికే రిటైర్మెంట్, సమాజ సేవకు కాదు: కోదండరాం



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమే పరిమితమని, సమాజ సేవకు ఎలాంటి విరమణ ఉండదని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. కొందరు ఉద్యోగులు కేవలం తమ విధులకు మాత్రమే పరిమితమవుతారని, అలాంటి వారికి పదవీ విరమణ వర్తించవచ్చని అన్నారు. కానీ, కొందరు ఉద్యోగ బాధ్యతలతో పాటు పలు రంగాల్లో సమాజ సేవలోనూ చురుకుగా పాల్గొంటారని, అలాంటి వారికి నిజమైన విరమణ ఉండదని చెప్పారు. జడ్చర్లలో నిర్వహించిన ఎంఈఓ మంజులాదేవి పదవీ విరమణ సన్మాన సభలో కోదండరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మంజులాదేవి వంటి వారికి పదవీ విరమణ ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎమ్మెల్సీ కేపీఎన్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎ. శేఖర్, ప్రతాప్ రెడ్డి, ఆర్జేడీ సోమిరెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు కూడా పాల్గొని మంజులాదేవికి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు.

రేవంత్ రెడ్డి.. అనుముల ఇంటెలిజెన్స్ కాదు, తెలంగాణ ఇంటెలిజెన్స్ ఉపయోగించాలి



హైదరాబాద్ : అనుముల ఇంటెలిజెన్స్ కాదు తెలంగాణ ఇంటెలిజెన్స్ ఉపయోగించు అని సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. టీజీ-ఐపాస్ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగి సేవలు నిలిచిపోయాయి. దీంతో పరిశ్రమలకు అప్లికేషన్ పెట్టుకునే పరిస్థితి ఉండదన్నారు. కానీ, రేవంత్ రెడ్డి పోయి గ్లోబల్ సమ్మిట్‌లో ూ× అని మాట్లాడుతున్నాడు. ముందు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను మేము ప్రశ్నిస్తే దాని మీద అధికార కాంగ్రెస్ నాయకులు ధర్నాలు చేస్తారు. మామూలుగా ప్రతిపక్షాలు ధర్నా చేస్తాయి కానీ కాంగ్రెస్ ప్రతిపక్షంగా మారి ప్రర్తిస్తుందని, ఇదో పెద్ద జోక్ మారిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి మందు చూపు తప్ప ముందు చూపు లేదు: రఘునందన్ రావు

సిద్దిపేట, అక్టోబర్ 30: వ్యవసాయం అనేది రాష్ట్ర ప్రభుత్వ అంశమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. (శుక్రవారం) ఏబీఎన్‌తో మాట్లాడుతూ. ఢిల్లీకి ఎన్నిసార్లు తిరిగారో అన్ని సార్లు రైతుల వద్దకు తిరిగి ఉంటే. వారికి నీళ్లు, కరెంట్ ఎంత అవసరం ఉంటుందో తెలిసేదన్నా రు. ఈ ప్రభుత్వానికి ఏ ఆలోచనా లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అయితే ఏకంగా రబీ సాగు చేయొద్దని రైతులకు చెబుతున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి చుట్టూ ఉన్న ప్రభుత్వ పరిశ్రమలకు 50 శాతం మాత్రమే నీళ్లు ఇవ్వాలని చెప్పిన ప్రభుత్వం, బీరు కంపెనీలకు మాత్రం వంద శాతం నీళ్లు ఇస్తున్నారని విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వానికి మందు చూపు తప్ప.. ముందు చూపు లేదంటూ వ్యాఖ్యానించారు.



మందు కావలి కానీ.. జిల్లా ప్రజలకు నీళ్లు ఇవ్వడానికి మాత్రం ముందు చూపు లేదంటూ ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలపక్షం తీసుకున్న నిర్ణయాలకు తాము కూడా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర పెద్దలు వస్తే. కేంద్రం పది రూపాయలు ఇచ్చేలా ఉంటే 15 రూపాయలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కూడా ఆరోపణలు, విమర్శలు తప్ప ఇద్దరూ గ్రౌండ్‌లో పని చేయడం లేదని విమర్శించారు. మల్లన్నసాగర్‌లో నీళ్లు లేవని ప్రభుత్వమే చెబుతోందని.. మరి 20 టీఎంసీలు ఎలా తీసుకెళ్తారని ప్రశ్నించారు.
'కాంగ్రెస్‌కు ముందు చూపు లేదు, ఆలోచన లేదు.. చెప్పిన మాటలు ఆచరించే నైజం లేదు. కాళేశ్వరం ఉందా లేదా.? రిపేర్ చేస్తారా లేదా..? కాళేశ్వరం పనికి వస్తదా లేదా.. అనేది ఈ రోజు వరకు కాంగ్రెస్ చెప్పలేదు. మొత్తం ప్రాజెక్ట్‌పై విచారణ చేయాలని మేము అడుగుతున్నాం.. కానీ మూడు బ్యారేజ్‌ల గురించే కాంగ్రెస్ మాట్లాడుతుంది. కాంగ్రెస్ ఎలాంటి భరోసా ఇవ్వదు. కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో సున్నా సీట్లని ఆ పార్టీకి మనమే భరోసా ఇవ్వాలి. సర్‌పై కాంగ్రెస్ ఆందోళనలు రాజకీయంగా చేస్తున్న క్రీనిడలు తప్ప మరోటి కాదు. రాజ్యాంగ వ్యవస్థల్ని విచ్ఛిన్నం చేయాలనే దుర్మార్గ ఆలోచన తప్ప మరోటి కాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకరికొకరు కలిసి పని చేస్తున్నాయని... బీజేపీ ప్రజలతో కలిసి పని చేస్తుంది' అంటూ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

ఆర్నబ్ తుపాను కష్టాల్లో ఏపీకి అండగా తమిళనాడు



అమరావతి, అక్టోబర్ 30: తుపాను అర్నబ్ ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రితో ఫోన్‌లో మాట్లాడారు.తుపాను సృష్టించిన విధ్వంసం, విద్యుత్ వ్యవస్థకు జరిగిన నష్టం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పునరుద్ధరణ పనులకు అదనపు సిబ్బంది, సామగ్రి అవసరమని తెలిపారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తమిళనాడు ప్రభుత్వం.. ఏపీకి విద్యుత్ సిబ్బందితో పాటు అవసరమైన సామగ్రిని పంపేందుకు సుముఖత వ్యక్తం చేసింది. దీంతో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులకు మరింత బలం చేకూరనుంది.అర్నబ్ తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ఇతర రాష్ట్రాల సహకారం తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా విద్యుత్ పునరుద్ధరణ పనులకు సహాయం అందించాలని కోరింది. తెలంగాణ సరిహద్దు జిల్లాల నుంచి విద్యుత్ శాఖ సిబ్బంది తుపాను ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని మరమ్మతు పనుల్లో పాల్గొంటున్నారు. మరోవైపు తమిళనాడు నుంచి కూడా సిబ్బంది, సామగ్రి అందుబాటులోకి వస్తే సహాయక చర్యలు మరింత వేగవంతం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు. రెండో విడత నిధుల విడుదల!



అమరావతి, అక్టోబర్ 30: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకం రెండో విడత కింద నేడు రూ.3,125.47 కోట్ల ఆర్థిక సాయం విడుదలకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు ఈ నిధులు అందనున్నాయని పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6 వేలు సమకూరుస్తున్నాయని వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఖరీఫ్‌లో రూ.7 వేలు, రబీలో రూ.7 వేలు, వేసవిలో రూ.6 వేల చొప్పున మూడు విడతల్లో రైతులకు సాయం అందిస్తున్నట్లు చెప్పారు.

రైతులకు ఆర్థిక భరోసా.. రూ.17,789 కోట్లకు చేరనున్న సాయం..రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అచ్చెన్నాయుడు తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.8,985.41 కోట్లు, 2026--27 తొలి విడతలో రూ.3,125.47 కోట్లను రైతులకు అందించినట్లు పేర్కొన్నారు. నేటి రెండో విడత నిధులతో పాటు 2024--25 సంవత్సరానికి సంబంధించిన పీఎం కిసాన్ నిధులను కలుపుకుంటే రైతులకు అందించే మొత్తం ఆర్థిక సాయం రూ.17,789.80 కోట్లకు చేరుతుందని వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వం, ప్రధాని మోదీ సహకారంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులకు సాగు పెట్టుబడి సమయంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా సాయం అందిస్తున్నామని, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కష్టసమయాల్లోనూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు.

నిజాయతీపరుడైన అధికారిని కోల్పోయాం.. బాలసుబ్రహ్మణ్యం మృతిపై చంద్రబాబు,లోకేశ్ దిగ్భ్రాంతి



అమరావతి:ఆయన మృతి పట్ల చంద్రబాబు, నారా లోకేశ్ తీవ్ర సంతాపం నిజాయతీ, సంస్మరణలకు బాలసుబ్రహ్మణ్యం పెట్టింది పేరని కొనియాడిన నేతలు ఆధునిక పోలీసింగ్‌కు ఆయన మార్గదర్శకులని లోకేశ్ నివాళి కొన్ని నెలల క్రితం వరకు ఏపీకి సేవలు అందించారని గుర్తు చేసుకున్న చంద్రబాబు

రిటైర్డ్ డీజీపీ ఎన్. బాలసుబ్రహ్మణ్యం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాల సుబ్రహ్మణ్యం నిజాయతీకి, నిబద్ధతకు మారు పేరని, ఆయన మరణం తనను తీవ్ర విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ.. ‘‘బాలసుబ్రహ్మణ్యం గారు నిజాయతీ విషయంలో ఎన్నడూ రాజీపడని అధికారి. దృఢమైన నిర్ణయాలు, ప్రగతిశీల ఆలోచనలతో ఆయన ఎంతో గౌరవం సంపాదించుకున్నారు. పోలీసింగ్, ఇంటెలిజెన్స్, రవాణా, ప్రభుత్వ పాలన వంటి వివిధ శాఖల్లో తనదైన ముద్ర వేశారు. సంస్కరణలు, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ఆయన నిరంతరం ప్రోత్సహించేవారు. కొన్ని నెలల క్రితం వరకు కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఆయన తన అనుభవంతో విశేష సేవలు అందించారు. అనారోగ్యంతో పోరాడుతున్న సమయంలోనూ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు’’ అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నారా లోకేశ్ కూడా బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ అండ్ అనారోగ్యంతో పోరాడుతున్న సమయంలోనూ ఎండీ బాలసుబ్రహ్మణ్యం అమెరికాలో చికిత్స పొందుతూ కన్నుమూశారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు. ‘‘నిజాయతీ, అంకితభావంతో విధులు నిర్వర్తించి ముక్కుసూటి మనిషిగా పేరుపొందిన బాలసుబ్రహ్మణ్యం గారి సేవలు చిరస్మరణీయం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. పరిపాలనా నైపుణ్యం, ఆధునిక పోలీసింగ్‌కు ఆయన ఒక మూలస్తంభం వంటి వారు. ప్రజా సేవలో ఆయన చూపిన అంకితభావం, ధైర్యం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి’’ అని లోకేశ్ నివాళులర్పించారు.

చంద్రబాబుకు చేసిన పనులు చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా?



అమరావతి:ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి(ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మీరు ఏం చేశారని ప్రజలు ఓట్లు వేస్తారంటూ చంద్రబాబు సర్కార్‌ను ప్రశ్నించారు. హౌసింగ్ కాలనీల్లో ఒక్క రూపాయి పనులైనా చేశారా?. పులివెందులకు మెడికల్ కాలేజీ వస్తే మీరే వద్దన్నారు. ఎన్నికల్లో ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ మూడేళ్లల్లో ఏం చేశారో చెప్పి ఓట్లు అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా అని సూటిగా ప్రశ్నించారు.‘చంద్రబాబు ఎంత బలహీనమైన ముఖ్యమంత్రో ఏపీ మొత్తానికి అర్థమైంది. వైఎస్సార్‌సీపీ కార్పొరేట్, కౌన్సిలర్ అభ్యర్థులను నామినేషన్‌లు వేయకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మధ్యాహ్నం 1:30కు నామినేషన్లు వేసుకోవచ్చని చెప్పి పోలీసులే అడ్డుకోవడం శోచమనీయమన్నారు.ఓడిపోతామనే భయంతో వైసీపీ అభ్యర్థులను టార్గెట్ చేసుకొని దాడులకు పాల్పడుతున్నారు. కనీసం ప్రచారం కూడా వైఎస్సార్‌సీపీ నేతలను ప్రశాంతంగా చేసుకోనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్రజాస్వామిక చర్యలన్నీ చేతకాని చంద్రబాబు హయాంలో జరుగుతున్నాయని, గతంలో ఎప్పుడు కూడా ఇలాంటి దాడులు జరగలేదని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏజెంట్లను, ఓటర్లను బ్లాక్ చేసి దొంగ ఓట్లు వేసుకోవడానికి పన్నాగం పన్నారని ఆరోపించారు. టీడీపీ నీచ ప్రణాళికలకు కోయ ప్రవీణ్ పూర్తిగా సహకరిస్తున్నాడు. టీడీపీ కుట్రలను ఎస్ఈసీ దృష్టికి వైఎస్సార్‌సీపీ తీసుకెళ్లింది. ఫ్యాక్షనిజాన్ని చంద్రబాబు తల్లి లేపుతున్నాడు. చంద్రబాబు.. నీవు చేసే తప్పుడు పనులు చాలా దూరం వెళ్తాయి’ అని ఫలితం అనుభవించక తప్పదని ఎంపీ హెచ్చరించారు.

ప్రకృతి విపత్తుల్లో ప్రజలకు అండగా సీఎం చంద్రబాబు.. జగన్‌పై మంత్రి సవిత విమర్శలు!



శ్రీ సత్యసాయి, అక్టోబర్ 30:
సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తున్నారని మంత్రి సవిత అన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడని కొనియాడారు. ప్రకృతి విపత్తులు సంభవించిన ప్రతిసారీ బాధితులకు అండగా నిలుస్తూ.. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తారని చెప్పారు.విజయవాడ వరదల సమయంలోనూ, తాజాగా ఆర్నాబ్ తుపాను సమయంలోనూ నిద్రపోకుండా ప్రజల కోసం పనిచేశారని పేర్కొన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు స్వయంగా పర్యటించి బాధితులకు భరోసా కల్పించారని.. బాధితులందరికీ న్యాయం చేస్తామని ఇప్పటికే ప్రకటించారని తెలిపారు. అయితే.. గత ప్రభుత్వ హయాంలో జగన్ వ్యవహరించిన తీరుపై మంత్రి విమర్శలు గుప్పించారు. వరద బాధితులను పరామర్శించే పేరుతో సినిమా సెట్టింగులు ఏర్పాటు చేశారని.. తుపాను సమయంలో ఐమాక్స్ థియేటర్‌లో సినిమా చూస్తూ గడిపారని ఆరోపించారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 42 మంది మరణించిన సమయంలోనూ బాధితులను పరామర్శించలేదని విమర్శించారు. ప్రజల కష్టాలు, బాధితులను ఆదుకోవడం గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌కు లేదని సవిత వ్యాఖ్యానించారు.

నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టలో మంత్రి నారాయణ ప్రచారం.. ప్రజల ఘన స్వాగతం



నెల్లూరు, అక్టోబర్ 30: స్థానిక ఎన్నికల ప్రచార ముగింపుకు కౌంట్‌డౌన్ మొదలవటంతో మంత్రి నారాయణ స్పీడ్ పెంచారు. సతీమణి రమాదేవి, అల్లుడు పునీత్‌తో కలిసి సర్వేపల్లి కాలువ కట్టపై ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేయించిన మంత్రికి కాలువ కట్టవాసులు బ్రహ్మరథం పట్టారు. లబ్ధిదారులు రోడ్డుపై పూలపాన్పు పరిచి కృతజ్ఞతాంజలులు తెలిపారు. మంత్రి దంపతులకు మహిళలు గుమ్మడికాయ దిష్టి తీసి, మంగళ హారతులిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 2014లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి, మంచినీటి ప్రాజెక్టుకు రూ.1100 కోట్లు నిధులు తెచ్చినట్లు చెప్పారు. రూ.940 కోట్లతో 90 శాతం పనులు చేశామని.. గత ప్రభుత్వం పదిశాతం పనులు చేయకపోవడంతో రూ.160 కోట్లు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. తమపై కోపంతో అభివృద్ధి పనులన్నీ అటకెక్కించేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాగానే పనులన్నీ తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు. భగత్ సింగ్ కాలనీ, సర్వేపల్లి కాలువ కట్ట వాసుల ఏళ్లనాటి సమస్యను పరిష్కరించామన్నారు.2600 శాశ్వత పట్టాలు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. మరో 4500 పట్టాలను సంక్రాంతి కల్లా పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ లాగా తాము నివాస ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదని.. సంపూర్ణ హక్కు కల్పించే చట్టబద్ధమైన పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. వైసీపీ చేసే దుష్ప్రచారాలను నమ్మొద్దని.. చెప్పినవన్నీ చేసి చూపిస్తున్నామన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లతో పాటు, మేయర్‌గా రూప్ కుమార్‌ను ఆశీర్వదించాలని.. అభివృద్ధి కొనసాగింపుకు సహకరించాలని మంత్రి నారాయణ కోరారు.

1న పుర పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా - 36,351 మందితో బందోబస్తు



అమరావతి:వంబర్ 1న జరగనున్న వంద పట్టణ స్థానిక సంస్థల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా 36,351 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తోంది. పోలీసు సిబ్బందితో పాటు డ్రోన్లు, సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘాకు చర్యలు తీసుకుంటున్నారు.స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగం: వివిధ జిల్లాల్లో 671 పోలింగ్ కేంద్రాలను అత్యంత సున్నితమైనవిగా గుర్తించి వాటి వద్ద 3,355 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. మరో 1,233 సున్నిత కేంద్రాల కోసం మరో 4,943 మందిని సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరింది.12,244 కేంద్రాల్లో 1న పోలింగ్?: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభవుతుంది. 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌కు అవసరమైన సామగ్రిని కార్పొరేషన్లు, మున్సిపల్ కార్యాలయాలకు అధికారులు పంపించారు. వీటిని ఈనెల 31న పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు.ఇదిలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో నామినేషన్? వేసిన అభ్యర్థులు ప్రచారాలు ముమ్మరంగా చేస్తున్నారు. చాలా చోట్ల కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. ఈ ప్రక్రియలో వైఎస్సార్సీపీ చతికిలబడిందని రాజకీయ నిపుణులు వెల్లడిస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో స్కూల్ బస్సు బోల్తా.. డ్రైవర్, ఇద్దరు విద్యార్థులకు గాయాలు



ఎన్టీఆర్ జిల్లా, అక్టోబర్ 30:
జిల్లాలోని జి.కొండూరు మండలం పినపాక రోడ్డులో శుక్రవారం) ఉదయం ఓ స్కూల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, ఇద్దరు విద్యార్థులకు గాయాలవగా.. మిగిలిన విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో మొత్తం 16 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. బస్సు బోల్తా పడిన వెంటనే అప్రమత్తమైన గ్రామస్తులు.. అక్కడకు చేరుకుని బస్సులో నుంచి పిల్లలను సురక్షితంగా బయటకు తీశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు.గాయాలైన డ్రైవర్, విద్యార్థులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులంతా చెవుటూరు, ఆత్కూరు గ్రామాలకు చెందిన వారుగా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
శనివారం, అక్టోబర్ 31, 2026

తొలి 4 ఇన్నింగ్స్‌ల్లో 659 పరుగులు



100 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన చిన్మయ్ సుతార్..!కొద్ది రోజుల క్రితం చిన్మయ్ సుతార్ రంజీ ట్రోఫీ చరిత్రలోనే అరుదైన ఘనత సాధించాడు. నాగాలాండ్‌పై 517 బంతులు ఎదుర్కొని అజేయంగా 400 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 46 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. రంజీ ట్రోఫీలో 400 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా సుతార్ చరిత్రలో నిలిచాడు215 బంతుల్లో 125 పరుగులు..400 పరుగుల భారీ ఇన్నింగ్స్ తర్వాత కూడా సుతార్ జోరు తగ్గలేదు. నడియాడ్‌లో మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో 215 బంతులు ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో 125 పరుగులు చేశాడు. ఇది అతని వరుసగా రెండో శతకం కావడం విశేషం.విల్ పోన్స్‌ఫోర్డ్‌ను వెనక్కి నెట్టిన సుతార్..తొలి నాలుగు ఫస్ట్ క్లాస్ ఇన్నింగ్స్‌ల్లో సుతార్ ఏకంగా 659 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ విల్ పోన్స్‌ఫోర్డ్ (దీఅశ్రీశ్రీ గ్రాశీఅంటశీతీఎ) పేరిట ఉన్న శతాబ్దం నాటి రికార్డును అధిగమించాడు. పోన్స్‌ఫోర్డ్ తన తొలి నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 616 పరుగులు చేశాడు.రంజీలో అత్యధిక స్కోరు ఇంకా భౌసాహెబ్ నింబాల్కర్ పేరిటే..
రంజీ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు మహారాష్ట్రకు చెందిన భౌసాహెబ్ నింబాల్కర్ (పేరిట ఉంది. 1948-49 సీజన్‌లో కాఠియావార్‌పై ఆయన అజేయంగా 443 పరుగులు చేశాడు. సుతార్ 400 పరుగులతో ఈ జాబితాలో ప్రత్యేక స్థానం సంపాదించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400 పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా కూడా నిలిచాడు.
అవకాశం దక్కగానే రికార్డుల మోత..
చిన్మయ్ సుతార్ ముంబై క్రికెట్ సర్క్యూట్‌లో ఎదిగిన బ్యాటర్. అయితే ఎర్ర బంతి క్రికెట్‌లో ముంబై తరఫున రెగ్యులర్ అవకాశాలు రాకపోవడంతో 2026-27 సీజన్‌కు ముందు మిజోరం జట్టులో చేరాడు. ఫస్ట్ క్లాస్ అరంగేట్రంలో మణిపూర్‌పై 35, 99 పరుగులు చేశాడు. 99 వద్ద రనౌట్ కావడంతో సెంచరీ

ఒక్క సిక్స్ కూడా కొట్టకుండా 167 పరుగులు.



శ్రీలంక బౌలర్లపై బెన్ డకెట్ ఆరంభం నుంచే ఆధిపత్యం చూపించాడు. గద్దాఫీ స్టేడియంలో 132 బంతులు ఎదుర్కొని ఏకంగా 167 పరుగులు చేశాడు. భారీ సిక్సర్లపై ఆధారపడకుండా బౌండరీలతోనే పరుగుల వరద పారించాడు.
కెట్ ఇన్నింగ్స్‌లో అత్యంత ఆసక్తికరమైన విషయం ఇదే. అతని బ్యాట్ నుంచి 24 ఫోర్లు వచ్చాయి. అయితే ఒక్క సిక్స్ కూడా నమోదు కాలేదు. సిక్స్ లేకుండానే 167 పరుగులు సాధించిన ఇంగ్లండ్ ఆటగాడిగా డకెట్ ప్రత్యేక రికార్డు సృష్టించాడు.డకెట్ ఇన్నింగ్స్‌లో అత్యంత ఆసక్తికరమైన విషయం ఇదే. అతని బ్యాట్ నుంచి 24 ఫోర్లు వచ్చాయి. అయితే ఒక్క సిక్స్ కూడా నమోదు కాలేదు. సిక్స్ లేకుండానే 167 పరుగులు సాధించిన ఇంగ్లండ్ ఆటగాడిగా డకెట్ ప్రత్యేక రికార్డు సృష్టించాడు.సిక్సర్ లేకుండా భారీ వన్డే స్కోర్లు సాధించిన ఆటగాళ్ల జాబితాలో బెన్ డకెట్ తన స్థానాన్ని మరింత ప్రత్యేకంగా మార్చుకున్నాడు. ఈ జాబితాలో ఆండ్రూ స్ట్రాస్, సచిన్ టెండూల్కర్, బ్రియాన్ లారా, హషీమ్ ఆమ్లా వంటి దిగ్గజాలు ఉన్నారు. అయితే సిక్స్ లేకుండా అత్యధిక వన్డే స్కోరు రికార్డు మాత్రం 2016లో 173 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్ పేరిట ఉంది.సిక్సర్ లేకుండా భారీ వన్డే స్కోర్లు సాధించిన ఆటగాళ్ల జాబితాలో బెన్ డకెట్ తన స్థానాన్ని మరింత ప్రత్యేకంగా మార్చుకున్నాడు. ఈ జాబితాలో ఆండ్రూ స్ట్రాస్, సచిన్ టెండూల్కర్, బ్రియాన్ లారా, హషీమ్ ఆమ్లా వంటి దిగ్గజాలు ఉన్నారు. అయితే సిక్స్ లేకుండా అత్యధిక వన్డే స్కోరు రికార్డు మాత్రం 2016లో 173 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్ పేరిట ఉంది.లాహోర్‌లో బెన్ డకెట్‌కు ప్రత్యేకమైన రికార్డు ఉంది. ఈ మైదానంలో ఇప్పటివరకు నాలుగు వన్డేలు ఆడిన అతను ఏకంగా మూడు సెంచరీలు సాధించాడు. దీంతో లాహోర్‌లో అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన విదేశీ ఆటగాడిగా నిలిచాడు.బెన్ డకెట్ వన్డే కెరీర్‌లో ఇది ఆరో సెంచరీ. ఇందులో మూడు శతకాలు లాహోర్ గద్దాఫీ స్టేడియంలోనే రావడం విశేషం. అంతేకాదు, ఈ సిరీస్‌లో అతను వరుసగా రెండో సెంచరీ సాధించాడు. దీంతో ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో డకెట్ కీలక ఆటగాడిగా మరోసారి తన సత్తా చాటాడు.బెన్ డకెట్ వన్డే కెరీర్‌లో ఇది ఆరో సెంచరీ. ఇందులో మూడు శతకాలు లాహోర్ గద్దాఫీ స్టేడియంలోనే రావడం విశేషం. అంతేకాదు, ఈ సిరీస్‌లో అతను వరుసగా రెండో సెంచరీ సాధించాడు. దీంతో ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో డకెట్ కీలక ఆటగాడిగా మరోసారి తన సత్తా చాటాడు.

బంగారం కొనేవారికి బిగ్ అలర్ట్.. ధరల్లో స్వల్ప మార్పులు..



బంగారం, వెండి కొనుగోలు దారులకు ఊహించని పరిణామం ఎదురైంది. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నాయి. డాలర్ విలవ మారకం, అంతర్జాతీయ ఉద్రిక్తుల కారణంగా ఈ మార్పులు చోటుచేసుకుంటున్నట్టు విశ్లేషనకులు చెబుతున్నారు. అక్టోబర్ 24తో పోల్చుకుంటే అక్టోబర్ 25న ఆదివారం ఉదయం 6గంటలకు తులం బంగారం ధరపై రూ.100 వరకు పెరిగింది. శనివారం 24 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,42,470 దీనిపై రూ.100 పెరిగి ఆదివారం తులం ధర రూ.1,42,580కి చేరింది.ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:
హైదరాబాద్‌లో 24 క్యారె 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,730 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,850 వద్ద కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.వెండి ధరలు ఇలాఇక వెండి విషయానికొస్తే.. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,20,000గా ఉండగా అక్టోబర్ 24 శనివారం రోజు కిలో వెండి ధర రూ.2,19,900 వద్ద ట్రేడవుతోంది

రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. నేడు అకౌంట్లోకి రూ.2 వేలు.. మీకు పడతాయో లేదో ఇలా చెక్ చేసుకోండి..



దేశవ్యాప్తంగా రైతుల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. రైతులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పీఎం కిసాన్ నిధులను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఈ మేరకు గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో జరగనున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ స్వయంగా ఈ సొమ్మును రిలీజ్ చేయనున్నారు. 24వ విడత కింద ఒకేసారి రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేడు రూ.2 వేలు జమ కానున్నాయి. రైతులు ఈ నిధుల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తుండగా.. ఇప్పుడు మరికొన్ని గంటల్లో వారి నిరీక్షణకు తెరపడనుంది. మొత్తం 93.4 మిలియన్ల మంది రైతులకు రూ.18,680 కోట్లు విడుదల చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద మొత్తం రూ.4.47 లక్షల కోట్లు లబ్దిదారులకు అందించారు. గత విడతతో పోలిస్తే ఈ సారి అనర్హులుగా తేలిన 10 లక్షల మందిని లబ్దిదారుల జాబితా నుంచి తొలగించారు.-పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలి -హోమ్ పేజీలో ఫార్మర్స్ కార్నర్ విభాగంలో యువర్ స్టేటస్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి
-మీ పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ నెంబర్, క్యాప్చా నమోదు చేయాలి
-అనంతరం గెట్ ఓటీపీపై క్లిక్ చేయాలి
-పీఎం కిసాన్‌లో రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేయాలి-నంతరం గెట్ డీటైల్స్‌పై క్లిక్ చేయాలి
-మీపీఎం కిసాన్ స్టేటస్ అక్కడ కనిపిస్తుంది-అందులో 24వ ఇన్‌స్టాల్‌మెంట్ ఆప్షన్ ఎంచుకోవాలి-దీంతో మీకు డబ్బులు అందుతాయా.. లేదా అనేది అక్కడ చూసుకోవచ్చుకేవైసీ తప్పనిసరిఅయితే పీఎం కిసాన్ నగదు అందుకోవాలంటే తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మీరు పీఎం కిసాన్ మొబైల్ యాప్ లేదా పోర్టల్ ద్వారా స్వయంగా చేసుకుంటే ఎలాంటి ఛార్జీ ఉండదు. అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సంప్రదించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే రూ.15 సేవా రసుము చెల్లించాల్సి ఉంటుంది. పీఎం కిసాన్ ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలంటే ఖచ్చితంగా ఆధార్ కార్డ్ నెంబర్, మొబైల్ మీ దగ్గర ఉంచుకోవాలి. ఈ వివరాలు నమోదు చేసి ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ ద్వారా మీ ముఖం స్కాన్ చేస్తే సరిపోతుంది. నిమిషాల్లోనే కేవైసీ ప్రక్రియ పూర్తమవుతుంది. ఇది పెండింగ్‌లో ఉంటే పీఎం కిసాన్ నగదు అందవు. మళ్లీ పూర్తి చేసుకున్న తర్వాతనే జమ అవుతాయని కేంద్రం తెలిపింది.

ఒకట్రెండు కాదు.. షఫాలీ, స్మృతిల వేటకు ఎన్ని రికార్డులు బద్దలయ్యాయో తెలుసా..?



జింబాబ్వేపై రెండో టీ20లో 9 వికెట్ల ఘన విజయం సాధించిన భారత మహిళల జట్టు పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. షఫాలీ వర్మ 55 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో 2026లో అత్యధిక టీ20 అంతర్జాతీయ పరుగుల రికార్డు సృష్టించగా, స్మృతి మంధాన కూడా 821 పరుగులతో ప్రత్యేక జాబితాలో నిలిచింది. భారత్ వరుసగా 10 టీ20 విజయాలు సాధించి మరో కొత్త రికార్డు నమోదు చేసింది.షఫాలీ వర్మకు అగ్రస్థానం.. మంధాన కూడా టాప్‌లో..జింబాబ్వేపై కేవలం 25 బంతుల్లో 55 పరుగులు చేసిన షఫాలీ వర్మ 2026 క్యాలెండర్ ఇయర్‌లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 922 పరుగులకు చేరుకుంది. దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన మహిళా బ్యాటర్‌గా నిలిచింది.ఈ జాబితాలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ 824 పరుగులతో రెండో స్థానంలో ఉంది. భారత స్టార్ స్మృతి మంధాన 821 పరుగులతో మూడో స్థానంలో నిలిచింది. హాంకాంగ్‌కు చెందిన నటాషా మైల్స్ 800 పరుగులు చేయగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఈషా ఓజా 2025లో 779 పరుగులు చేసింది. హాంకాంగ్ బ్యాటర్ యాస్మిన్ దస్పానీ కూడా 2026లో 779 పరుగులు సాధించింది.భారత్‌కు వరుసగా 10 టీ20 విజయాలు.జింబాబ్వేపై విజయం భారత మహిళల జట్టుకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 10వ విజయం. 2026లో మొదలైన ఈ విజయాల పరంపర కొనసాగుతోంది.ఇంతకుముందు భారత్ వరుసగా 7 విజయాలు 2018లో సాధించింది. 2012-13, 2016-18, 2019-20, 2025-26 మధ్య ఆరేసి వరుస విజయాల రికార్డులు ఉన్నాయి.2026లో భారత్‌కు 17 టీ20 విజయాలు..ఒక క్యాలెండర్ ఇయర్‌లో భారత్ సాధించిన అత్యధిక టీ20 అంతర్జాతీయ విజయాల రికార్డు కూడా 2026లో నమోదైంది. ఈ ఏడాది భారత మహిళల జట్టు 17 విజయాలు సాధించింది.2018లో 16 విజయాలు, 2024లో 15 విజయాలు సాధించిన రికార్డులు గతంలో ఉన్నాయి.వరుస ఓటములతో జింబాబ్వే..వరోవైపు జింబాబ్వే మహిళల జట్టుకు ఇది వరుసగా 22వ టీ20 అంతర్జాతీయ ఓటమి. 2025లో మొదలైన ఈ పరాజయాల పరంపర ఇంకా కొనసాగుతోంది.ఈ జాబితాలో ఎస్వాటిని 26 వరుస ఓటములతో అగ్రస్థానంలో ఉంది. మంగోలియా కూడా 2023-26 మధ్య 26 వరుస ఓటములు ఎదుర్కొంది. లెసోతో 20, బల్గేరియా 20 వరుస ఓటములతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.సిక్సర్లలో షఫాలీ, మంధాన ఆధిపత్యం.భారత మహిళల టీ20 అంతర్జాతీయ చరిత్రలో అత్యధిక సిక్సర్లు

ఎస్బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి షాకింగ్ న్యూస్..



ఎస్బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి షాకింగ్ న్యూస్. క్రెడిట్ కార్డు ట్రాన్సాక్షన్లకు సంబంధించి డిసెంబర్ 1 నుంచి కొత్త నిబంధనలు తీసుకురానుంది. కొన్ని ట్రాన్సాక్షన్లకు అదనపు ఛార్జీలు విధించనుంది. పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు, ట్రావెల్ ఛార్జీలు, యుటిలిటీ బిల్లుల లావాదేవీలపై 1 శాతం అదనపు ఛార్జీలు విధించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సేవా రుసుంల్లో కీలక మార్పులు చేసింది. రూ.30 వేలు దాటి ట్రాన్సాక్షన్లు చేస్తే ఈ ఛార్జీలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఎస్బీఐ క్రెడిట్ కార్డులు వాడేవారు ముందుగానే ఈ చార్జీల గురించి అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే ట్రాన్సాక్షన్లు చేసేటప్పుడు జాగ్రత్త పడవచ్చు. ఏయే కార్డులపై ఇవి ప్రభావితం చూపనున్నాయి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.అదనపు ఛార్జీల బాదుడుచాలామంది పెట్రోల్ బంకుల్లో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లు చేస్తూ ఉంటారు. ఇక ట్రాన్స్‌పోర్ట్ లాంటి యుటిలిటీ బిల్లుల చెల్లింపు కోసం కూడా క్రెడిట్ కార్డు ఉపయోగిస్తుంటారు. ఇక నుంచి వీటికి రూ.30 వేలు దాటి చేస్తే అదనంగా 1 శాతం ఛార్జీలు పడతాయి. పెట్రోల్, డీజిల్ కోసం ఎక్కువ ఖర్చు పెట్టేవారిపై దీని ప్రభావం పడనుంది. అక్టోబర్ 27వ తేదీన చార్జీలకు సంబంధించి ఎస్బీఐ నోటీస్ జారీ చేయగా.. డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఒక బిల్లింగ్ సైకిల్‌లో ఫ్యూయల్ ట్రాన్సాక్షన్ రూ.50 వేలు దాటితే 1 శాతం అదనపు ఛార్జీలు పడతాయి. అంటే రూ.55 వేలు దాటితే రూ.550 ఛార్జీ పడనుండగా.. రూ.75 వేలు దాటితే రూ.750 పడుతుందని చెప్పవచ్చు. ఎంసీసీ 5172, 5541,5542,5983 కింద గుర్తించిన పెట్రోల్, డీజిల్ కొనుగోళ్ల ట్రాన్సాక్షన్లు ఒక బిల్లింగ్ సైకిల్‌లో రూ.50 వేలు దాటితే మొత్తం ఫ్యూయల్ ఖర్చుపై 1 శాతం ట్యాక్స్ పడుతుందని ఎస్బీఐ తెలిపింది.ఇక ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలకు రూ.30 వేలు దాటితే 1 శాతం రుసుంలు విధిస్తారు. రూ.30 వేలు దాటిన ప్రతీ ట్రాన్సాక్షన్‌కు ఇవి వర్తిస్తాయి. అంటే రూ.35 వేల ట్రాన్సాక్షన్ చేస్తే రూ.350 అదనంగా ఛార్జీలు పడతాయి. ముఖ్యంగా ఇంధన కొనుగోళ్లు, రవాణా ఛార్జీల కోసం క్రెడిట్ కార్డు వాడేవారిపై ఇవి ప్రభావితం చూపనున్నాయి. దీంతో క్రెడిట్ కార్డు ఉపపయోగించేవారు వీటి గురించి ముందుగానే అవగాహన కలిగి ఉండటం మంచిదని చెప్పవచ్చు. ఇవి తెలుసుకోకుండా లావాదేవీలు చేస్తే అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది

‘డియర్ ఆస్ట్రోనాట్’ మంచి ప్రయోగం.. గొప్ప సినిమాగా నిలుస్తుంది



యువన్‌కృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్, మనస్విని భాగ్యరాజ సమర్పణలో కార్తీక్ భాగ్యరాజ రచన, దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘డియర్ ఆస్ట్రోనాట్’. ఈ చిత్రంలో సౌమిత్, శ్రేయసి సేన్, కమల్ కామరాజు, గీతా భాస్కర్, చైత్ర ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీని నవంబర్ 20న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌కి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. శేఖర్ కమ్ముల మాట్లాడుతూ .. “ఆస్ట్రోనాట్ అవ్వాలనే కోరిక ఉండటం, ఆ కోరిక చుట్టూ కథను తీయడం బాగుంది. ఈ అమ్మాయి కూడా చక్కగా నటించింది. ఇది చాలా మంచి ప్రయోగం. ఎవరైనా సరే ఎంత పెద్ద కలలైనా కనొచ్చు, వాటిని సాకారం చేసుకోవచ్చు అనే గొప్ప సందేశాన్ని ఇచ్చేలా సినిమాని రూపొందించారు. టెక్నికల్‌గా ఈ చిత్రం ఎంతో క్వాలిటీగా ఉందనిపిస్తోంది. ఇదొక గొప్ప సినిమాగా నిలుస్తుంది. ఈ మూవీ నవంబర్ 20న రిలీజ్ కాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.కమల్ కామరాజ్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ లాంటి చిత్రాన్ని తెర మీదకు తీసుకు రావడమే గొప్ప సాహసం. కథకు ప్రాధాన్యమున్న చిత్రమిది. ఓ అమ్మాయి, వారి భావోద్వేగాలను చూపించే సినిమా. కలలు కంటే సాకారం అవుతాయా? లేదా? అన్నది మనకు తెలీదు. కానీ పెద్ద కలలు కనాలి, వాటిని సాకారం చేసుకోవాలని చెప్పే గొప్ప సందేశంతో ఈ మూవీని తీశారు. అందరికీ స్ఫూర్తినిచ్చే చిత్రం. కథ విన్నప్పుడే అందరికీ ఈ సినిమా నచ్చుతుందని అనుకున్నాను’ అని అన్నారు. నటి శరణ్య ప్రదీప్ మాట్లాడుతూ .. ‘శేఖర్ కమ్ముల గారి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. భాగ్యరాజా గారు నన్ను నమ్మి ఈ అవకాశాన్ని ఇచ్చారు. సౌమిత్ గారు అద్భుతంగా నటించారు. ఆకాశ్, అంజలికి ఆల్ ది బెస్ట్. నవంబర్ 20న ఈ చిత్రం రాబోతోంది. ఇందులో అన్ని రకాల అంశాలుంటాయి. అందరూ చూడండి’ అని అన్నారు. శ్రేయసి సేన్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో అందమైన ప్రేమ కథ ఉంటుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. అందరినీ ఇన్ స్పైర్ చేసేలా మూవీ ఉంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్’ అని అన్నారు.
సౌమిత్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రేక్షకులు అందరి పాత్రలతో ప్రయాణం చేస్తారు. మా సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. ఆ విజయంలో మార్తాండ్ గారికి కూడా షేర్ ఉంటుంది. మాకు ఈ అవకాశం ఇచ్చిన కార్తీక్ గారికి థాంక్స్’ అని అన్నారు. గీతా భాస్కర్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ అందరినీ ఆలోచింపజేస్తుంది. ఇంత గొప్ప సినిమాని తీసినందుకు కార్తీక్‌కి థాంక్స్. శేఖర్ కమ్ముల గారి వల్లే నాకు ఐడెంటిటీ వచ్చింది. ఈ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూడండి’ అని అన్నారు. లిరిసిస్ట్ గద్దం వీరు మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో నేను రెండు పాటలు రాశాను. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం వచ్చిన శేఖర్ కమ్ముల గారికి

దుమ్ములేపుతున్న ప్రభాస్ ఫౌజీ గ్లింప్స్.



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాల కోసం ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. సాలార్ 2, కల్కి 2, ఫౌజీ, స్పిరిట్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. తాజాగా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ‘ఫౌజీ’ చిత్ర గ్లింప్స్ (ఫైల్ నంబర్ 25) విడుదల చేశారు. 23న రాత్రి 9:30 గంటల ప్రాంతంలో విడుదల చేసిన ఈ రెండున్నర నిమిషాల గ్లింప్స్, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లో ప్రభాస్ పాత్రకు ఇచ్చిన ఎలివేషన్లు ఒకెత్తయితే, వాటిని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నోటి ద్వారా చెప్పించడం మరొక ఎత్తు. హిట్లర్, సుభాష్ చంద్రబోస్ ఇద్దరూ కలిసి ఒక భారతీయ గూఢచారి గురించి చర్చించుకోవడం, ఆ గూఢచారే మన ‘ఫౌజీ’ అని చూపించడం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.గ్లింప్స్ ద్వారా దర్శకుడు కథ యొక్క నేపథ్యాన్ని చాలా ఆసక్తికరంగా పరిచయం చేశారు. గ్లింప్స్‌లోని హిట్లర్, సుభాష్ చంద్రబోస్ విజువల్స్ చాలా సహజంగా, అచ్చం నిజమైన నాయకుల్లా కనిపించడంతో చాలామంది ఇవి ఏఐ సాయంతో క్రియేట్ చేసిన పాత్రలని అనుకున్నారు. అయితే, ఇవి ఏఐ విజువల్స్ కావు, నిజమైన నటులే ఈ పాత్రల్లో జీవించారు. ముఖ్యంగా సుభాష్ చంద్రబోస్ పాత్రలో అచ్చుగుద్దినట్లు సరిపోయిన ఆ నటుడు ఎవరో తెలుసా.?ఆయన మరాఠి నటుడు సుభోద్ బావే. మరాఠీ చిత్ర పరిశ్రమలో సుభోద్ బావేకు విశేషమైన గుర్తింపు ఉంది. ఆయన కేవలం నటుడే కాదు... రచయిత, దర్శకుడు మరియు నిర్మాత కూడా.. నాటకాల నుంచి సినిమాల వరకు 1990ల కాలంలో నాటక రంగంతో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించిన సుభోద్, 2002 నుంచి మరాఠీ, హిందీ చిత్రాల్లో నటించడం మొదలుపెట్టారు. కొంకణీ, మలయాళ భాషల్లోనూ మంచి పాత్రలు పోషించారు. కత్యర్ ఖల్జత్ గుసాలీ అనే సూపర్ హిట్ సినిమాతో ఆయన దర్శకుడిగా మారారు మారారు. 2015లో వచ్చిన ‘లోక్‌మాన్య: ఏక్ యుగపురుష్’ చిత్రంలో స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర తిలక్ పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు ‘ఫౌజీ’ చిత్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్

అది నా పొరపాటే.. నేను ఇంకాస్త గట్టిగా వాదించాల్సింది.



పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటించిన సినిమా పెద్ది. డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కించిన ఈ మూవీ సూపర్ హిట్ అయ్యింది. కానీ ఇందులో అచ్చియమ్మ పాత్రలో నటించిన జాన్వీ కపూర్ ను చూపించిన విధానంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మహిళలను కించపర్చేలా ఆమె పాత్రను చూపించారని.. అవసరానికి మించిన గ్లామర్, అలాగే అసభ్యకరంగా చూపించారంటూ సోషల్ మీడియాలో మండిపడ్డారు నెటిజన్స్. అలాగే పలువురు సెలబ్రిటీలు సైతం ఈ వివాదంపై రియాక్ట్ అయ్యారు. అయితే తాజాగా పెద్ది వివాదం పై జాన్వీ కపూర్ స్పందించారు. బాలీవుడ్ ప్రొడ్యూసర్ కరణ్ జోహర్ హోస్ట్ చేస్తున్న కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొన్న జాన్వీ కపూర్ పెద్ది వివాదంపై తన అలోచనలను, అలాగే ఆ సమయంలో తాను మౌనంగా ఉండటానికి కారణాలను వెల్లడించింది. పెద్ది విషయంలో ఏం జరిగింది. అది నిన్ను చాలా విధాలుగా ప్రభావితం చేసిందని నాకు తెలుసు. ఎందుకంటే ఆరోజు నేను నీతో మాట్లాడాను. ఆ సీన్స్ చిత్రీకరిస్తున్నప్పుడు నువ్వు ఎందుకు ఆపలేదు అని ప్రశ్నించే వర్గం ఉంది. దీనిపై నీ సమాధానం ఏంటీ అని ప్రశ్నించారు కరణ్ జోహర్.దీనిపై జాన్వీ కపూర్ స్పందిస్తూ.. సినిమా కోసం ఎంతో మంది కష్టపడ్డారని నాకు తెలుసు. అందుకే ఆ విషయం గురించి మాట్లాడటానికి ఆలోచించాను. పెద్దిలో నా పాత్రను చూపించి తీరు సమాజంపై.. ముఖ్యంగా మహిళల పట్ల ఉండే దృక్పథంపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందని అన్నారు జాన్వీ. అయితే ఈ విషయంలో నేను కూడా బాధ్యత తీసుకోవాలి. ఇప్పటికీ ఆ విషయంపై నాకు బాధగా ఉంది. ఆ భారాన్ని నేను ఎప్పటికీ మోస్తూనే ఉంటాను అని చెప్పుకొచ్చారు. ఇకపై తాను ఈ విషయం గురించి ఎక్కడా ప్రస్తావించాలనుకోవడం లేదని.. అలా మాట్లాడితే ఇతరులను నిందించినట్లు అవుతుందని అన్నారు. ఆ సమయంలో నేను నా అభ్యంతరాలను గట్టిగా వినిపించి ఉండాల్సింది అని అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ ఎదురుకాకుండా చూసుకోవడమే ఇప్పుడు తన ముందున్న లక్ష్యమని

హీరోయిన్ కీర్తి సురేశ్‌కు చేదు అనుభవం

టాలీవుడ్, కోలీవుడ్‌లలో తనదైన అభినయంతో, సహజమైన నటనతో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న హీరోయిన్ కీర్తి సురేశ్. మహానటి సినిమాకుగానూ జాతీయ అవార్డు అందుకున్న ఈ అమ్మడు ఇప్పుడు కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధమే లేకుండా ప్రేక్షకులు మెచ్చే కథలను ఎంపిక చేసుకుంటూ బిజీగా ఉంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్ తన జీవితంలో ఎదురైన ఊహించని సంఘటన గురించి పంచుకుంది. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే ఈ బ్యూటీకి ఇటీవల విమాన ప్రయాణంలో ఒక చేదు అనుభవం ఎదురైనట్లు చెప్పుకొచ్చింది. సెలబ్రిటీలు ఎక్కడికి వెళ్లినా వారిని గుర్తించి అభిమానం చూపించడం సాధారణమే అయినప్పటికీ, కొంతమంది ప్రవర్తించే తీరు ఒక్కోసారి ఇబ్బందికరంగా మారుతుంటుంది. తాజాగా కీర్తి సురేశ్ విషయంలోనూ అదే జరిగిందని వెల్లడించింది.



వివరాల్లోకి వెళితే.. కీర్తి సురేశ్ తన భర్తతో కలిసి విమాన ప్రయాణంలో ఉన్న సమయంలో తోటి ప్రయాణికులలో ఒక వ్యక్తి మద్యం మత్తులో ఆమె వద్దకు వచ్చాడని తెలిపింది. విమానం గాల్లో ఉండగానే ఆ వ్యక్తి పరిమితులు మీరి ఆమెతో సెల్ఫీ దిగాలని తీవ్రంగా ఇబ్బంది పెట్టాడని వెల్లడించింది. కేవలం ఫొటో కోసమే కాకుండా, ఆయన ప్రవర్తించిన తీరు కాస్త అభ్యంతరకరంగా ఉండటంతో కీర్తి సురేశ్ తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని.. వెంటనే అతడికి దూరంగా జరిగినట్లు వెల్లడించింది.వెంటనే అప్రమత్తమైన తన భర్త ఆంటోని సీరియస్ అయ్యాడని.. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో అక్కడే ఉన్న విమాన సిబ్బందిని పిలిచినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన క్యాబిన్ క్రూ సిబ్బంది జోక్యం చేసుకుని ఆ వ్యక్తిని అక్కడి నుంచి పంపించివేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెలబ్రిటీల వ్యక్తిగత భద్రత




రామాయణ’ సినిమా.. సీతారాముల కల్యాణం సాంగ్ వచ్చేసింది..

బాలీవుడ్ చాక్లెట్ బాయ్ రణ్‌బీర్ కపూర్, సౌతిండియన్ న్యామురల్ బ్యూటీ సాయిపల్లవి సీతారాములుగా నటిస్తోన్న సినిమా రామాయణ. దంగల్ ఫేమ్ నితీశ్ తివారీ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియన్ మైథలాజికల్ మూవీలో కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నాడు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 05న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడడంతో ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్లతో బిజీ బిజీగా ఉన్నారు మేకర్స్. రణ్ బీర్ కపూర్, సాయి పల్లవితో పాటు చిత్ర బృందమంతా దేశ విదేశాల్లో పర్యటిస్తూ రామాయణం సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజెలిస్, కాలిఫోర్నియాలో ప్రీమియర్ షోలు సైతం ప్రదర్శించగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. కాగా రామాయణ నుంచి ఇప్పటికే రెండు, మూడు పాటలతో సహా ట్రైలర్ ను కూడా రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి మరో సాంగ్ ను విడుదల చేశారు. ‘జత గూడే’ అంటూ సాగే ఈ పాట సీతారాముల కల్యాణం నేపథ్యంలో సాగుతుంది. ఈ పాటకు రాకేందు మౌళి లిరిక్స్ అందించగా.. శిరీష భాగవతుల ఆలపించారు. ఏఆర్ రెహమాన్ ఈ సాంగ్ ను కంపోజ్ చేశారు. కొన్ని నిమిషాల క్రితమే రిలీజైన ఈ సాంగ్ సంగీత ప్రియులను ఆకట్టుకుంటోందిరామయాణ సినిమా విషయానికి వస్తే.. నమిత్ మల్హోత్రాకు చెందిన ‘ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్’, యష్‌కు చెందిన ‘మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్’, ‘డిఎన్ఇజి’ సంస్థలు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్మాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. సన్నీ డియోల్, శోభన, కాజల్

కోట్ల ఆస్తిపాస్తులున్న ఆటోలో తిరుగుతున్న స్టార్ హీరోయిన్..

సినీ తారల జీవితం



అనగానే పనక్కు వుండగా గుర్తొచ్చేది లగ్జరీ కార్లు, ఖరీదైన దుస్తులు, బ్రాండెడ్ వాచీలు, విలాసవంతమైన ఇళ్లు. వెండితెరపై తమ నటనతో ప్రేక్షకులను అలరించే సెలబ్రిటీలు నిజ జీవితంలోనూ ఎంతో విలాసంగా జీవిస్తుంటారని చాలామంది భావిస్తారు. అయితే కొందరు మాత్రం ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సాధారణంగా ఉండటానికి ఇష్టపడతారు. ఓ స్టార్ హీరోయిన్ ఆటోలో ప్రయాణిస్తున్న వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా సెలబ్రిటీలు బయటకు వస్తే ఖరీదైన కార్లలో కనిపిస్తుంటారు. కానీ తాజాగా ఓ అందాల భామ మాత్రం ఆటోలో ప్రయాణిస్తూ కనిపించింది. దీంతో ఆమె వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరంటే.. బాలీవుడ్‌తో పాటు దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమైన రకుల్ ప్రీత్ సింగ్. రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.సాధారణంగా సెలబ్రిటీలు బయటకు వస్తే ఖరీదైన కార్లలో కనిపిస్తుంటారు. కానీ తాజాగా ఓ అందాల భామ మాత్రం ఆటోలో ప్రయాణిస్తూ కనిపించింది. దీంతో ఆమె వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరంటే.. బాలీవుడ్‌తో పాటు దక్షిణాది

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.